

ఆదిత్యలో సెమినార్ విజయవంతం

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీలో 'గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ టెక్నిక్‌లలో ఇటీవలి పురోగతులు' అనే అంశంపై వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసిందని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూసంధాన పద్ధతులు, భౌగోళిక ఇంజినీరింగ్‌లో తాజా అభివృద్ధులపై నిపుణుల ద్వారా నిర్వహించిన ఉపన్యాసాలు, చర్చలు నిర్వహించారు. వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి వచ్చిన ఫ్యాకల్టీ సభ్యులు సాంకేతిక చర్చలలో పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో జెఎన్‌టియుకె మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు హాజరై మాట్లాడారు. నిర్వాహకుల కృషిని ప్రశంసించారు. ఆదిత్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్ పాల్గొన్నారు.

సహకార సంఘాలపై నిర్లక్ష్యం

- వైసిపి బాటలోనే కూటమి సర్కారు
- ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన
- మళ్లీ త్రిమెన్ కమిటీలపై కసరత్తు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సహకార సంఘాల ఎన్నికల కోసం రైతులు ఎదురు చూపులు చూస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వం మాదిరిగానే కూటమి సర్కారు సైతం ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తోంది. మరోసారి త్రిసభ్య కమిటీలను నియమించేందుకు కసరత్తులు ప్రారంభించింది. దాదాపు పదేళ్ల నుంచి ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా పరిస్థితుల్లో పెద్దగా మార్పులు కనిపించకపోవడంతో కూటమి పాలనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లాలో 299 ప్రాథమిక సహకార సంఘాలు ఉన్నాయి. 2013 ఎన్నికల నాటికి దాదాపు 4 లక్షల మంది సభ్యులు, సుమారు 2.5 లక్షల మంది ఓటర్లున్నారు. జిల్లాలోని సహకార సంఘాలకు పదేళ్ల క్రితం ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికలు 2013 డిసెంబరులో కొన్ని, 2014, జనవరి, ఫిబ్రవరిలో మరికొన్ని సంఘాలకు జరిగాయి. అయిదేళ్లకొకసారి జరగాల్సిన ఎన్నికలను అప్పటి, ప్రస్తుత ప్రభుత్వాలు పాలకవర్గం గడువు పెంచుకుంటూ వచ్చాయి.


కాకినాడలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయం

మళ్లీ త్రిసభ్య కమిటీలే

2014 నుంచి 2019 వరకు పాలించిన టిడిపి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా త్రిమెన్ కమిటీలతోనే సరిపెట్టింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి సైతం అదే బాటలో నడిచింది. త్రిసభ్య కమిటీ పేరిట పాలకవర్గాలు నియమించి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పార్టీ కార్యకర్తలను నియమించడంతో సహకార సంఘాలు పూర్తి నిర్వీర్యానికి గురయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. అక్రమాలకు అడ్డాగా తయారయ్యాయని విమర్శలు సైతం ప్రతిపక్షాల నుంచి వినిపించాయి. దీంతో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రూ.300 కోట్లకు పైగా నష్టాలకు గురయిందని అధికారులు చెబుతున్నారు. ఏడాది క్రితం కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తరువాత త్రిమెన్ కమిటీలను రద్దు చేసి అధికారులను పర్సన్ ఇన్‌ఛార్జులుగా నియమించింది. వీరి గడువు ఈ నెల 28తో ముగుస్తుంది. మరో ఆరు నెల పాటు గడువు పెంచాల్సి ఉంది. కానీ సరిపడా అధికారులు లేకపోవడంతో కేవలం నెల రోజులు మాత్రమే పొడిగించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే మరోసారి కూటమి నాయకులతో త్రిసభ్య కమిటీని నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. దీంతో ఆశావహులంతా పోటీ పడుతున్నారు. టిడిపి, జనసేన నాయకులు ఈ పదవుల కోసం పోటీ పడుతున్నారు.

ఎన్నికల కోసం ఎదురుచూపులు

ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికల కోసం గత కొన్నేళ్లుగా రైతులు ఎదురు చూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం పూర్తి స్థాయి పాలక వర్గాలు లేకుండానే నెట్టుకొచ్చింది. 2018లో ఎన్నికలు జరగాల్సి ఉండగా అప్పట్లో సొసైటీలకు పర్సన్ ఇన్‌ఛార్జులను నియమించింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా త్రిమెన్ కమిటీలతోనే సరిపెట్టింది. ఎన్నికలు నిర్వహించాలని సహకార సంఘాల ప్రతినిధులు కొంతకాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా కూటమి ప్రభుత్వం కూడా త్రిమెన్ కమిటీలనే నియమిస్తామని చెబుతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాంగ్రెస్ పాలన అవసరం : వైఎస్.షర్మిల

ప్రజాశక్తి కాకినాడ


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

ప్రజలు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన చాలా అవసరమని రాష్ట్రంలో అధికార కూటమిలోని పార్టీలైన టిడిపి, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసిపి కూడా రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేసిన బిజెపికి తొత్తులు గానే వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల విమర్శించారు. శనివారం కాకినాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో బలోపేతంపై సమావేశం నిర్వహించారు. మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం తాను రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నానని అందులో భాగంగా కాకినాడకు వచ్చానన్నారు. నాడు చంద్రబాబు, నేడు కూటమి ద్వారా బిజెపికి పూర్తి మద్దతు ఇచ్చి రాష్ట్రానికి రావాల్సిన అన్ని హామీలను గాలికి వదిలేశారన్నారు. అంతకుముందు జగన్ ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి స్వార్థం కోసం బిజెపికి తొత్తుగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. మాజీ సిఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఏనాడూ బిజెపికి అనుకూలంగా వ్యవహరించలేదని, జగన్ అలా వ్యవహరించి వైఎస్ పరువు తీశారని తెలిపారు. రాజధానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇస్తున్నారని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయనని ఇంతవరకు ప్రధాని మోడీ చెప్పలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని, రాష్ట్రంలో తల్లికి వందనం సంబంధించి 87 లక్షల మంది అర్హులు ఉంటే 60 లక్షల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళా శక్తి పేరుతో రూ.18 వేలు ఇచ్చే పథకం కూడా ఇంకా ప్రారంభించలేదన్నారు. అనంతరం కార్యకర్తల సమస్యలు విని వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం.పల్లంరాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం, నాయకులు కామన ప్రభాకర్ రావు, చెక్క నూకరాజు, నీరుకొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి - జగ్గంపేట


బహుమతులు అందిస్తున్న జ్యోతుల నవీన్

ప్రైవేట్ స్కూల్స్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నారని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని రామవరం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు దాట్ల సూర్యనారాయణ రాజు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యాన శనివారం ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నవీన్ మాట్లాడుతూ విద్యకు ఆటంకం రాకూడదని పాఠశాల ప్రారంభం రోజునే పుస్తకాలను అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దొడ్డ శ్రీను, టిడిపి నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, అనుకుల శ్రీకాంత్, జనసేన నాయకులు మొగిలి గంగాధర్, విద్యా కమిటీ చైర్మన్ అడబాల ఫకీర్, పాల్గొన్నారు.

దళితుల జీవనోపాధిని దెబ్బ తీశారు..

ప్రజాశక్తి-సామర్లకోట


వినతి అందిస్తున్న బాధితులు

సుమారు 50 ఏళ్ల క్రితం ప్రభుత్వం దళితులకు అందించిన వ్యవసాయ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ భూములను భూస్వాములు కబ్జా చేసి తమ జీవనాన్ని పాడు చేస్తున్నారని పలువురు దళితులు రెవెన్యూ అధికారులకు శనివారం వినతిపత్రం అందజేశారు. 13వ వార్డు కౌన్సిలర్ నేతల హరిబాబు ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ యడ్ల శ్రీనివాస్‌కు శనివారం వారు వినతిపత్రం అందజేశారు. కాకినాడ రోడ్డులోని ముత్యాలమ్మ ఆలయం మొదలు మాండవ్య నారాయణ స్వామి ఆలయం వరకు గోదావరి గట్టు పట్టాలతో జీవనం సాగిస్తున్నట్టు వారు తెలిపారు. ప్రస్తుతం గోదావరి గట్టుపై అరటి చెట్లు, పశువులకు గడ్డి పెంపకం, కూరగాయల పెంపకం తాము నిర్వహిస్తుండగా ఎలాంటి సమాచారం లేకుండానే భూస్వాములు జెసిబిల సహాయంతో గోదావరి గట్టును అరటి చెట్లు కూల్చి, తగులబెట్టి తమకు తీవ్ర నష్టం కలిగించారని వాపోయారు. దీనిపై అధికారులు తక్షణం చర్యలు తీసుకుని సొసైటీ సభ్యులమైన తమకు పూర్తి న్యాయం జరిగించాలని రెవిన్యూ అధికారులను కోరారు.

15 నాటికి అన్ని విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్స్

ప్రజాశక్తి-కాకినాడ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్‌పి మాధవ్

మాదక ద్రవ్యాలను అరికట్టే చర్యలలో భాగంగా జూలై 15 నాటికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్‌పి జి.బిందుమాధవ్‌తో కలిసి ఎన్‌కార్డ్, నవోదయం, రోడ్ సేఫ్టీ అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాలు నిర్వహించారు. గత సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల సమాచారం ఆధారంగా రహదార్లపై బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించాలని ఎస్‌పి బిందుమాధవ్ సూచించారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకూ 22 గంజాయి నేరాలు నమోదు కాగా 85 మందిని అరెస్టు చేసి 1444 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. డ్రగ్స్ వాడే వారందరినీ గుర్తించి డిఅడిక్షన్, రిహాబిలిటేషన్ కల్పించాలన్నారు. జిల్లాలోని కాలేజిలు, పాఠశాలల్లో ఇప్పటి వరకూ 217 ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, 420 అవగాహన కార్యక్రమాల నిర్వహించడం ద్వారా సుమారు 30 వేల మంది విద్యార్థులను డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించామన్నారు. కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చైతన్య పరచాలని సూచించారు.

తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-పిఠాపురం

సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్‌ఎ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌విఎస్‌ఎన్.వర్మ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు.

ఎస్‌ఐకు ముద్రగడ పరామర్శ

ప్రజాశక్తి - సామర్లకోట

ఎస్‌ఐ గంగిరెడ్డి బలరామ్‌ను వైసిపి నేత ముద్రగడ పద్మనాభం శనివారం పరామర్శించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ హాస్పిటల్లో వైద్య సేవలు పొంది ఇంటికి చేరుకున్న బలరామ్‌ను పద్మనాభం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బలరామ్ ఉమ్మడి జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షునిగా పని చేశారు. ముద్రగడ వెంట నరిచే శివాజీ, గణేశుల రాంబాబు, గణేశుల లక్ష్మబాబు, గౌతు స్వామి, పెంటపాడు నాగబాబు పాల్గొన్నారు.

చెరువు వేలం వాయిదా

ప్రజాశక్తి -కరప

వేళంగి గ్రామంలో సిపిడబ్ల్యూ వాటర్ ప్రాజెక్ట్ చెరువు వేలం పాటను జిల్లా పరిషత్ ఆర్ఒ వాయిదా వేశారని వేళంగి పంచాయతీ కార్యదర్శి పి.వీరభద్రరావు పేర్కొన్నారు. శనివారం వేళంగి గ్రామస్తులతో కలిసి వేలం నిర్వహించారు. పూర్వపు పాట కంటే ఎక్కువ రేటుకు పాడాలని ఆర్ఒ చెప్పడంతో పాటదారులు పాడేందుకు సుముఖంగా లేకపోవడంతో వాయిదా వేశారు.

కార్టూ'నిజం'



మరిడమ్మను దర్శించుకున్న జడ్జిలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారి జాతర సందర్భంగా శనివారం పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి కె చంద్రమౌళీశ్వరి, జిల్లా ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఎం.మాధురి మరిడమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆసాదులు రాయి నాని, విజయ్, వేద పండితులు వెంకట శాస్త్రి, శంకర శాస్త్రి, ప్రసాద్ శర్మ ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు.

మాచరరావు మృతికి సంతాపం

ప్రజాశక్తి- కాకినాడ రూరల్

బుద్ధాల మాచరరావు మృతికి సిపిఎం నాయకులు సంతాపం తెలిపారు. సిపిఎం జిల్లా నాయకులు ఎం.రాజశేఖర్ శనివారం మాచరరావు చిత్రపటానికి పూలమాలలు వేసిని నివాళులు అర్పించారు. ఆయన సోదరుడు రామ్‌ప్రసాద్, మాచరరావు కుటుంబానికి సానుభూతి తెలిపారు.

పిహెచ్‌సి వైద్యాధికారిగా ప్రశాంతి

ప్రజాశక్తి-కిర్లంపూడి

గెద్దనాపల్లిలోని పిహెచ్‌సి వైద్యాధికారిగా డాక్టర్ ప్రశాంతి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. వర్షాలు కురుస్తుందన్న సీజన్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సేవలందిస్తానని తెలిపారు. ఆమెకు డాక్టర్ అభిషేక్ శైలజ, సర్పంచ్ మొల్లేటి గంగాభవాని గంగాధర్ తదితరులు అభినందనలు తెలిపారు.

వెంకటరమణకు దాతల సహకారం

ప్రజాశక్తి-గండేపల్లి

అనారోగ్యంతో బాధ పడుతున్న గండేపల్లి గ్రామానికి చెందిన కటకం వెంకటరమణకు దాతల సాయంతో రూ.రెండు లక్షలను టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో శనివారం ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, సుంకవిల్లి రమేష్, ఇప్పర్ల సురేష్, దారా కాటయ్య పాల్గొన్నారు.

విజయ్‌కుమార్ రెడ్డికి డాక్టరేట్

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీ లాజిస్టిక్స్ విభాగం మేనేజర్ పామూరి విజయ్ కుమార్ రెడ్డి రాజస్థాన్‌లోని జెజెటి యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్టు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. డెవలపింగ్ అండ్ ఇంప్లిమెంటింగ్ గ్రాఫ్ డేటాబేస్ సిస్టమ్ ఫర్ ఎఫిషియంట్ అండ్ స్కేలబులే హెల్త్ కేర్ రికార్డ్స్ మేనేజ్మెంట్ అనే అంశంపై విజయ్‌కుమార్‌రెడ్డి సమర్పించిన థీసిస్‌కుగాను ఈ డాక్టరేట్ పొందారని తెలిపారు. ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందనలు తెలిపారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

చెందుర్తి ఉపాధి హామీ పనులను, కంపోస్ట్ పిట్స్‌ను డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి శనివారం పరిశీలించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండడానికి పశువుల దగ్గర వ్యర్థాలను ఈ కుంటలలో వేయడం వల్ల ఆ ప్రదేశాలలో దోమలు ప్రబలకుండా పిట్స్ ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం గ్రామంలోని పొలంలో నిర్మించుకున్న ఫారం పాండ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అల్లి నూకరాజు, ఆర్ గంగాభవాని, జెఇ రామ్‌జీ, ప్రవీణ్, రాఘవ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

ప్రజాశక్తి-కోటనందూరు



కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న జి.బేబీ రాణి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విడనాడాలని రాష్ట్ర సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు, అంగన్‌వాడీ, భవన నిర్మాణ ఇతర కార్మిక సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు.కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ జులై 9న చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు డి.గోవిందు, సిఐటియు మండల కార్యదర్శులు ఎస్‌కె.పద్మ, నక్కల శ్రీనివాస్, నాయకులు ఎం.బాబూరావు, రమణమ్మ, లీల, పద్మ, శ్రీదేవి, మరియారత్నం, వెంకటలక్ష్మి సత్యవతి, అపర్ణ, రూపీ, బొజ్జా నూకరాజు, బాబ్జి, సత్యవతి, దేవుడమ్మ, దుర్గ, అప్పలనర్స నూకరత్న, లోవకుమారి, ఫాతిమా, కుసుమ పాల్గొన్నారు.

పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

ప్రజాశక్తి-కాకినాడ


చెక్కులను అందజేస్తున్న ఎంఎల్‌ఎ కొండబాబు

అపత్కాలంలో నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తోందని కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం 7 బాధిత కుటుంబాలకు సుమారు రూ.15 లక్షల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అపత్కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ఎంతగానో ఉపయోగపడుతోందని, గత ప్రభుత్వం వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించి పాలన సాగించిందని, నేడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపోతు సూర్యారావు, అంగాడి దుర్గారావు, వనమాడి ధర్మారావు, ఓలేటి పాండురంగ, సేరు శ్రీను, కేలంగి ప్రసాద్, గుమ్మల్ల చిన్న, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, పాలిక నాని, ఏరిపిల్లి రాము, మూగు రాజు మూగు రాజు, చోడిపిల్లి సతీష్, నీలకాయల సన్నీ, కామాడి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

53వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 53వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ సెంటర్లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్ద ఇంజనీరింగ్ కార్మికులు నిరసన తెలిపారు. ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు మాట్లాడుతూ 43 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. బాసిన భద్రరావు, ఆకుల రామకృష్ణ, వాకాడ భాస్కర్, అయ్యప్ప స్వామి, కె.వెంకటరమణ, మలిపెద్ది వీరభద్రరావు, ఒ.సోనియా, సుంకర సత్తిరాజు, పచ్చిపాల శ్రీను, డి.సత్తిరాజు, అరుణ్, పాపారావు, బొమ్మన రవికుమార్, గజ్జి సతీష్, నాలం శివకుమార్, పూల ప్రశాంత్, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తాగునీరు అందించండి మహాప్రభో..

ప్రజాశక్తి- తాళ్లరేవు


నిరసన తెలుపుతున్న మహిళలు, గ్రామస్తులు

కోరంగి గ్రామపంచాయతీ చినబొడ్డు వెంకటాయపాలెంలో సురక్షిత తాగునీరు అందించాలని మహిళలు మొర పెట్టుకున్నారు. రక్షిత తాగునీటి చెరువు నుంచి కోరంగి, దిండి, బొడ్డు చినవెంకటాయపాలెం, బొడ్డు పెదవెంకటాయపాలెం, గుడ్డివాని తూము సెంటర్ ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఇటీవల ఈ చెరువులో చేపలు చనిపోయి దుర్గంధం వెదజల్లడంతో చెరువులో ఉన్న నీటిని బయటికి పంపింగ్ చేపట్టారు. కొద్ది రోజుల్లో సురక్షిత తాగునీరు అందిస్తామని అధికారులు తెలిపారు. అప్పటివరకు రా వాటర్ ఫిల్టర్, క్లోరినేషన్ చేసి కుళాయిల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. ఇబ్బంది ఉన్నచోట్ల తాగునీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామని అధికారులు అన్నారు. అధికారులు చెప్పినట్లుగా అమలకు నోచుకోలేదని, మురికి నీటిని కుళాయిల ద్వారా పంపించేస్తున్నారని ప్రజలు వాపోయారు.


నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ఐవిఆర్ఎస్ కాల్స్ నుంచి మినహాయించాలి

ప్రజాశక్తి-కాకినాడ

పంచాయతీ కార్యదర్శులకు ఐవిఆర్ఎస్ కాల్స్ నుంచి మినహాయింపునివ్వాలని కోరుతూ పెద్దాపురం మండలానికి చెందిన పంచాయతీల కార్యదర్శులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించి కలెక్టరేట్ బయట నిరసన తెలిపారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేయడం ఒత్తిడి, ఆందోళనతోపాటు తమ ఇంట వద్ద పనులు చేసుకోలేకపోతున్నామన్నారు. అందువల్ల ఐవిఆర్ఎస్ కాల్స్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ప్రతిభ కనబరచ్చని వారికి నోటీసులు జారీ చేయడం తగదని అన్నారు.

శృంగార వల్లభునికి రూ.2.5 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.2,50,681 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, ఆలయ సిబ్బంది, సేవలందించారన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

ప్రజాశక్తి - పెద్దాపురం

మహిళలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం స్థానిక వత్సవాయి భవనంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంఎల్‌ఎ చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు 43 మంది మెప్మా ఆర్‌పిలకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మెప్మా సిఎం ఎం భ్రమరాంబ, సిఒలు నర్గీస్, శ్రీదేవి, రంధి సత్యనారాయణ, తూతిక రాజు, కొరుపూరి రాజు, గడ్డం పెదకాపు పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-రౌతులపూడి

విద్యాభివద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని బలరామపురం పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు సర్పంచ్ పైల సీతతో కలిసి అందజేశారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంపీపీ ఆకాంక్షించారు.

వాటర్ వర్క్స్‌లో అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా జరిగే అన్ని విభాగాల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అన్నారు. శనివారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని మంచినీటి పథకాలకు స్పేర్ మోటార్లు సమకూర్చినప్పటికీ ఏ పథకం వద్ద కూడా స్పేర్ మోటారు లేదన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, బోర్లు ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వల్లనే మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. తక్షణం మంచినీటి సరఫరా పై ప్రత్యేక దష్టి పెట్టి అన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు. కౌన్సిలర్స్ త్సలికి సత్య భాస్కరరావు, విజ్జపు రాజశేఖర్, పప్పుల దుర్గారావు మాట్లాడుతూ వీధిలైట్ల నిర్వహణ అధ్వానంగా ఉందని, దోమల నిర్మూలన నిర్వహించడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి, ఇన్చార్జి కమిషనర్ ప్రకాశరావు, టిపిఒ సిహెచ్.ఫణి కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.ఆదినారాయణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని చిత్రాడ శివారు కాలువలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందింది. ఎస్ఐ మణికుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిత్రాడ గ్రామంలోని కాలువల మృతదేహం ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించమన్నారు. మృతి చెందిన మహిళ కాకినాడ అచ్యుతాపురానికి చెందిన వై.లీలాసూర్యకిరణ్‌గా గుర్తించామన్నారు. మహిళ భర్త చనిపోగా, కుమార్తె ఉందని, కుటుంబ గొడవలు నేపథ్యంలో రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వచ్చేసిందని తెలిపారు. ఇంతలో కాలువలో మృతదేహం లభ్యమైందన్నారు.



చోరీ కేసులో అరెస్టయిన నిందితులు

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - రాజోలు

కూనవరంలో జరిగిన ఒక చోరీ కేసును ఏడేళ్ల అనంతరం రాజోలు పోలీసులు చేధించారు. నిందితులను అరెస్టు చేసి శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. వివరాలను సిఐ నరేష్ కుమార్ వెల్లడించారు. 2018లో కూనవరంలో వెంకటేశ్వర ట్రేడర్ రైస్ మిల్లులో ఆరుగురు వ్యక్తులు ప్రవేశించి ఇన్ కామ్ టాక్స్ అధికారులమని చెప్పి మిల్లు ఓనర్ రుద్ర రామకృష్ణారావును బెదిరించి చోరీకి పాల్పడ్డారు. బాధితుని ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ ఎం.నాగరాజు కేసు నమోదు చేశారు దర్యాప్తు చేపట్టారు. కూనవరం కేసులో నిందితులు అయిన కేశనపల్లికి చెందిన యడ్ల అరవింద్, గూడపల్లి పల్లిపాలెంకు చెందిన ఎస్.సందీప్, పి.గన్నవరం మండలం పోతవరానికి చెందిన నేలపూడి మురళీధర్, గూడపల్లికి చెందిన మొల్లేటి మణికంఠ శుక్రవారం శివకోడు హైవేపై తచ్చాడుతుండగా రాజోలు ఎస్ఐ రాజేష్ కుమార్ తన సిబ్బందితో కలసి పట్టుకున్నారు. శనివారం వారిని రాజోలు సిఐ సమక్షంలో కోర్టులో హాజరు పరిచారు.

విద్యార్థినుల అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని మలకపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. పాఠశాలకు చెందిన కండెల్లి గౌరీ ప్రియ, మెరుపు తేజస్విని విద్యార్థినిలు శుక్రవారం ఉదయం పాఠశాలకు వెళ్లి తిరిగి రాలేదని గౌరీ ప్రియ మేనమామ కొక్కిరపాటి చిన్ని, తేజస్విని తండ్రి మునీశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

కూటమి నేతల జోరు..ప్రతిపక్ష నేతల హోరు...



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో గడిచిన వారం అధికార, ప్రతిపక్ష నేతల పర్యటనలతో రాజకీయం వేడెక్కింది. అఖండ గోదావరి ప్రాజెక్టు ప్రారంభోత్సవం నేపథ్యం లో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కల్యాణ్ హాజరైన విషయం విధితమే. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రముఖులను ప్రస్తావించిన పవన్‌కల్యాణ్, విద్యా వేత్త, సంస్కరణోధ్యమ ఖడ్గదారి కందుకూరి వీరేశ లింగంను విస్మరించడం విమర్శలకు దారి తీసింది. ప్రగతి నిరోధక సనాతన ధర్మాన్ని నిరం తరం వల్లించే బిజెపి సరసన డిప్యూటీ సిఎం చేరటమే ఈ దుశ్చర్యకు కారణమని స్పష్టమవుతోంది. మరో వైపు తాజాగా పునాది పడిన ఈ ప్రాజెక్టు పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సి ఉంది. అయితే లక్ష్యానికి అనుగుణంగా అడుగులు పడాలని ప్రజలంతా కోరుకుం టున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అధినేత వైఎస్. షర్మిల పర్యటన ఆ పార్ట శ్రేణులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఎన్నికల అనంతరం తొలిసారిగా వచ్చిన షర్మిల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులతో సమావేశమై కేంద్రంలో ఎన్‌డిఎ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఆ పార్టీలో అనై కృతను అధిగమించాలని హితవు పలికారు. ఇంకో వైపు ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పర్యటించి చంద్రబాబు వంచనపై జనంబాట పట్టాలని, పార్టీ శ్రేణులు సంసిద్ధం కావా లని పిలుపునిచ్చారు. అయితే అధికారం కోల్పోయినా జిల్లాలో ముఖ్యనేతలు ఇప్పటికీ అనైకృత వెంటాడు తోంది. ఆ పార్టీ రూపొందించిన కార్య క్రమా లను సైతం వేర్వేరుగా నిర్వహిస్తూ విమర్శలను ఎదుర్కొం టున్నారు. తాజా పిలుపును ఏ మేరకు ఐక్యతతో నిర్వహిస్తారో వేచి చూడాలి. మరోవైపు వామపక్షాల ఆధ్వ ర్యంలో అమెరికా- ఇజ్రాయెల్ కలి సి చేస్తున్న మారణ హోమానికి వ్యతిరేకంగా నిర్వహించిన ఆందో ళనలు మిన్నంటాయి. అధిక సంఖ్యలో ఆ పార్టీ శ్రేణు లు సామ్రాజ్యవాద విధానాలను ఎండగట్టారు.

ఉపాధి కూలీలకు వేతన వెతలు

ఉపాధి కూలీలు వేతన వెతలతో ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యా ప్తంగా ఉపాధి పనులకు సంబంధించిన బకాయిలు నిలిచిపోవటమే ఈ దుస్థితి కారణం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన పుటి నుంచి ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తున్న విషయం విధితమే. సంస్కరణల పేరుతో అనేక మార్పులు తీసుకొచ్చింది. ఐదేళ్ల క్రితం నూతన సాఫ్ట్‌వేర్ అమలు చేసి కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ అంటూ సాకు చెప్పింది. దీనికి తోడుగా రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ ఫీల్డ్ అసిస్టెంట్లను వేధింపులకు గురి చేస్తూ అక్ర మ తొలగింపులకు పాల్పడుతున్నాయి. మరోవైపు ఉపాధి చట్టానికి తూట్లు పొడిచి నెలల తరబడి కూలీలకు బకాయి లు పెట్టడం పరిపాటిగా మారింది. తక్షణమే ఉపాధి బకాయిలు చెల్లించాలని ఉపాధి కూలీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

కొనసాగుతున్న అడ్మిషన్ల దందా

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలలో అడ్మిషన్ల దందా కొనసాగుతోంది. ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా తూట్లు పొడు స్తున్నాయి. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు, అడ్మిషన్ ఫీజులు వసూలు జరుగుతోంది. అయినా విద్యాశాఖ అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవటం విమర్శలకు దారి తీస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు ఎల్‌కెజి విద్యార్థికి కనీసంగా రూ.20 వేలు ఫీజులు వసూలు చేయటంతో పాటు పుస్తకాలు, బస్‌ఛార్జీల పేరుతో మరో రూ.10 వేలు యథేచ్ఛగా యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. పదో తరగతి చదివించాలంటే పాఠశాలల స్థాయిని బట్టీ రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకూ వెచ్చించక తప్పడంలేదు. ఇంటర్మీడియెట్ కాలేజీ ఫీజులు సైతం ఆకాశాన్ని తాకుతున్నాయి. నీట్, టార్గెట్ ఐఐటి తదితర పేర్లతో రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకూ వసూళ్లు జరుగుతోంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి ఈ దోపిడీని అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దాన్యం బకాయిలు కోసం వేడుకోలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం బకాయిలు సుమారు రూ.200 కోట్లు నిలిచిపోవటంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం రబీ ధాన్యం కొనుగోలులోనూ, కొనుగోలు చేసిన ధాన్యం నగదు చెలింపులలోనూ రైతులను నట్టేటముంచిందనే అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంట సాగు ప్రారంభిస్తే వాతావరణ ప్రతికూలతలకు ముందే దిగుబడులు చేతికొస్తాయని రైతులు భావిస్తున్నారు. రైతుల ఆకాంక్షలకు తగ్గట్లుగా పెట్టుబడి సాయం చేయటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి. అన్నదాత సుఖీభవ ఇప్పటికీ అమలు చేయకపోవటం ఒక కారణం కాగా బకాయిలు చెల్లింపులపై చొరవ చూపించకపోవటం ప్రధాన కారణమని స్పష్టమతోంది. పాలనా యంత్రాంగం ఇప్పటికైనా చిత్తశుద్ధితో వ్యవహరించి త్వరితగతిన రైతుల బకాయిలు చెల్లించాలి.

30న పాడా కార్యాలయంలో పిజిఆర్ఎస్

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక పాడా కార్యాలయంలో ఈ నెల 30న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాడా పీడీ ఎ.చైత్ర వర్షిణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని, అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరు కావాలన్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 632 of 2024 in ARBITRATION CASE No.933 of 2011
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) తరపున సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, శ్రీ బాల ఈఎన్‌టి హాస్పిటల్ ఎదురుగా, దంటు వారి వీధి, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...డి.హెచ్.ఆర్
మరియు
1. M/s. పి.ఎస్.ఆర్.ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున మేనేజర్ సాగి రామకృష్ణంరాజు, డో.నెం.69-7-25, ఎఫ్-1, శేషాద్రి టవర్స్, వేగుళ్ళ పాపయ్య వీధి, కాకినాడ, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. పెనుమత్స ఎన్.వి.పి.వర్మ, తండ్రి: సుబ్బరాజు, వయస్సు 50 సంIIలు, వ్యాపారం, డోర్.నెం.70-3A-2B, 2వ వీధి, ఆర్.టి.సి.కాలనీ, కాకినాడ-533001 కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...జె.డి.ఆర్స్

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్./ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 22 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. **03-07-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 నిIIలకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
కాకినాడ, ది.27-06-2025 — మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్, కాకినాడ. సెల్: 94944 85234

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 633 of 2024 in ARBITRATION CASE No.563 of 2013
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) తరపున సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, శ్రీ బాల ఈఎన్‌టి హాస్పిటల్ ఎదురుగా, దంటు వారి వీధి, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...డి.హెచ్.ఆర్
మరియు
1. **చమ్మంగి దుర్గ, భర్త: సత్యా ప్రసాద్, వయస్సు 40 సంIIరంIIలు, వ్యాపారం, డోర్ నెం.51-4-15, నక్కా వారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002,** కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. **బొడ్డు వీరబాబు,** తండ్రి: అప్పారావు, వయస్సు 47 సంIIరంIIలు, వ్యాపారం, డోర్.నెం.ఎల్. 284, వార్డ్ నెం.4, కొవ్వూరు, కాకినాడ, కాకినాడ జిల్లా-533016 కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...జె.డి.ఆర్స్

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్./ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 22 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. **03-07-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 నిIIలకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
కాకినాడ, ది.27-06-2025 — మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్, కాకినాడ. సెల్: 94944 85234

కూటమిపై అసూయతోనే వైసిపి కార్యక్రమాలు

ప్రజాశక్తి-పిఠాపురం

కూటమి ప్రభుత్వం ప్రజానుకుల పాలన సాగుస్తుంటే అది చూసి అసూయతోనే వైసిపి కార్యక్రమాలు చేపడుతుందని మాజీ ఎంఎల్ఎ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌విఎస్ఎన్ వర్మ విమర్శించారు. శనివారం పట్టణంలోని స్థానిక రాజుగారి కోటలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వర్మ మాట్లాడారు. కూటమి వైఫల్యాలను ప్రజలకు చెప్పాలి అని చెబుతున్న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, దందాలు, వైఫల్యాలు తెలియవా అని ప్రశ్నించారు. వైసిపి హయాంలో ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి పాలన సాగించారన్నారు. ఇప్పుడు ప్రజాస్వామ్య బద్ధంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ప్రజలందరూ ఊపిరి పీల్చుకుంటున్నారన్నారు.

విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

కౌమార దశలో బాలికల ఆరోగ్యమే లక్ష్యంగా యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్, సామర్లకోట పౌర సంఘం ఆధ్వర్యంలో రుతుస్రావ పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం ఆవశ్యకతపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, టీచర్‌లు ఎఎల్‌వి.కుమారి, కె.అరుణ, సిహెచ్.భద్ర, ఎస్.రామలక్ష్మి, ఎస్‌కె.రజియా బేగం, వివిఎన్.దేవి, నో ఫుడ్ వేస్ట్, సామర్లకోట పౌర సంఘం తరుపున సింగంశెట్టి శ్రీనివాస్, నూతులపాటి ఫణిశ్రీ పాల్గొన్నారు. విద్యార్థినులకు బాల ప్యాడ్ ప్యాకెట్ పంపిణీ చేపట్టారు.

తల్లికి వందనంపై విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటోందని దానిని సద్వినియోగం చేసుకుని మంచి పౌరులుగా ఎదగాలని మండల విద్యాశాఖాధికారి వైశివరామకృష్ణయ్య పిలుపునిచ్చారు. పిల్లల చదువు తల్లులకు భారం కాకూడదని ప్రభుత్వం కుటుంబంలో చదువుతున్న ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పేరిట ఆర్థిక సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు. మండల విద్యాశాఖాధికారి 2 పి.పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరేలా స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. హెచ్ఎం ఆర్.విజయలక్ష్మి, తోటకూర సాయిరామకృష్ణ ప్రసంగించారు. ఎన్‌డి.సరస్వతి, ఎన్.వీరభద్ర రాజు, ఎన్ హరనాథ్, రాజు వరహాలు, టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు పాటల పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు.

In the Court of the VII Addl. District Judge, Peddapuram
M.V.O.P. 3/2018
Between:
Juttu Naga Ganga Jyothi Lakshmi & others ***...Petitioners***
AND
Kollipara Siva Ganesh & Aother ***...Respondents***
NOTICE
To:
R-1: Kollipara Siva Ganesh, S/o. Ranga Rao, age 25 years, APSRTC Driver, Kakinada Depot., Kakinada.

Take notice that the above named petitioners filed the above MVOP against you and another for grant compensation and the same is posted on 04-07-2025 for your appearance you on hereby directed to appear before the Hon'ble Court on 04-07-2025 at 10.30 AM in person or through advocate without fail. If you fail the matter will be decided ex-parte against you.
(By Order of the Court)
S.BHAGAVAN
Advocate, Kakinada
Kakinada Dt:27-06-2025 Cell: 9848186657

IN THE COURT OF THE 3rd ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
I.A. No.158/2025 in O.S.No.86/2018
Between:
Anupoju Satyanarayana ...Petitioner/Plaintiff
and
Mathurthi Ratnakumari and others ...Respondents/Defendants
To: Respondent:
R8: Muthurthi Satish, S/o. (Late) Vara Prasad, HIndu, Opp. A.P.S.P. Canara Bank, Ramanayyapeta, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషన్‌లో 8వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **02-07-2025** సంIIరం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** నిIIలకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
T.V.NARASIMHA RAO
Advocate, #15-51, M.G. Street, Near Satya Theatre, Kothapeta Dr. B.R. Abmedkar Konaseema Dist., Cell: 9849083925

IN THE COURT OF THE 3rd ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
I.A. No.159/2025 in O.S.No.86/2018
Between:
Anupoju Satyanarayana ...Petitioner/Plaintiff
and
Mathurthi Ratnakumari and others ...Respondents/Defendants
To: Respondent:
R8: Muthurthi Satish, S/o. (Late) Vara Prasad, HIndu, Opp. A.P.S.P. Canara Bank, Ramanayyapeta, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషన్‌లో 8వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **02-07-2025** సంIIరం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** నిIIలకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
T.V.NARASIMHA RAO
Advocate, #15-51, M.G. Street, Near Satya Theatre, Kothapeta Dr. B.R. Abmedkar Konaseema Dist., Cell: 9849083925

యానాం వార్తలు

కో-ఆపరేటివ్ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - యానాం

సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అభివృద్ధికి సభ్యులు సహకరించాలని సొసైటీ చైర్మన్ రంగరాజు కోరారు. శనివారం బ్యాంకు ఆవరణలో నిర్వహించిన సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ దేశంలోనే టాప్ టెన్‌లో ఒకటిగా ఉందని తెలిపారు. మరింత అభివృద్ధిని సాధించడానికి సభ్యుల సహకారం అవసరమన్నారు. సభ్యులకు మెరుగైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. సొసైటీ ఆర్థికంగా బలోపేతంగా ఉందని తెలిపారు. అందరి సూచనలు మేరకు సభ్యులకు లబ్ధి చేకూరే విధంగా మరన్ని పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సొసైటీ ఆరు రాష్ట్రాలలో 42 శాఖలు ఉన్నట్లు తెలిపారు. డైరెక్టర్ జె.సత్యనారాయణ, బ్రాంచి మేనేజర్ కాశి అశోక్ కుమార్, విశ్రాంత పరిపాలనాధికారి నామాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల టూర్‌కు ఎంఎల్ఎ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యానాం

యానాంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో ఫ్యాషన్ డిజైన్ విద్యార్థినీ విద్యార్థుల టూర్ ఖర్చుల నిమిత్తం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆర్థిక సాయం అందించారు. సాయం అందించిన ఎంఎల్ఎకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



విజేతలతో వ్యాయామ ఉపాధ్యాయులు

స్కూల్ గేమ్స్‌లో రాణించిన విద్యార్థులు

ప్రజాశక్తి - యానాం

రీజినల్ లెవెల్ స్కూల్ గేమ్స్ 2025-26లో విద్యార్థులు ఆయా పోటీలలో రాణించారు. రెండు రోజుల పాటు పోటీలు జరిగాయి. క్యారెమ్స్ అండర్ 14 మరియు 17 బాలికల విభాగంలో అండర్ 17 బాలికల విభాగంలో యానం పబ్లిక్ హైస్కూల్ మొదటి స్థానం సాధించగా రీజన్సీ పబ్లిక్ హైస్కూల్ రెండవ స్థానం సాధించింది. అండర్ 14 బాలికల విభాగంలో మొదటి స్థానం ఏజెన్సీ పబ్లిక్ హైస్కూల్ సాధించింది.

ఉపాధ్యాయులను నియమించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-కాజులూరు

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని అంద్రంగి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపిడిఒ రాంబాబును కోరారు. పారిశుధ్య పనులను పరిశీలించడానికి వచ్చిన ఎంపిడిఒతో వారు మాట్లాడారు. తమ గ్రామంలో పాఠశాలలో 76 మంది విద్యార్థులు ఉండగా, ఆరుగురు పాధ్యాయులకు గాను ప్రస్తుతం ముగ్గురు మాత్రమే ఉఉన్నారని దీంతో తమ పిల్లల భవిష్యత్తు అయోమయంలో పడిందని వారు వాపోయారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం ఇచ్చి ఉపాధ్యాయులు నియమించేందుకు తగిన చర్యలు తీసుకుంటామమని ఎంపిడిఒ తెలిపారు.

బదిలీల్లో నిబంధనలు సడలించాలి

ప్రజాశక్తి-కాజులూరు

గ్రామ సచివాలయ ఉద్యోగులలో ఇప్పటికీ కొందరికి ప్రమోషన్ ఛానెల్ చూపలేదని, కావున ప్రభుత్వం వెంటనే అన్ని శాఖల వారికీ సీనియారిటీ ప్రకారం ప్రమోషన్స్ కల్పించి ఆ తర్వాత మాత్రమే రేషనలైజేషన్ చేయాలని సచివాలయ ఉద్యోగులు కోరుతున్నారు. శనివారం మండల కేంద్రమైన కాజులూరులో సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదేళ్లుపూర్తయిన సచివాలయ ఉద్యోగులు అందరికీ బదిలీలు తప్పదని చెప్పడంతో ఎవరికి వారు ప్రయత్నాలు ముమ్మరం చేశారని, సరైన విధి విధానాలను ఇప్పటికీ చెప్పకపోవడంతో సచివాలయ ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు.

సర్టిఫికెట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం, వేమగిరితోట డోర్ నెం. 12-301/1 కాపురస్తులు కురుపూడి లక్ష్మణ మూర్తి గారి కుమార్తె కురుపూడి వెంకటపూజిత యావన్మందికి తెలియజేయునది ఏమనగా. ఏఎంజి రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ రాజవోలు (రాజమహేంద్రవరం) బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ వారిచే జారీ చేయబడిన **రోల్ నెం. 2209102271** 10వ తరగతి మార్కులసర్టిఫికెట్ జిరాక్స్ నిమిత్తం **10- 04- 25** వ తేదీన మా ఇంటి వద్ద నుండి వేమగిరి సెంటర్లో గల జిరాక్స్ షాపునకు వెళ్లుచుండగా పడిపోయినది. ఎంత వెతకినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.
కురుపూడి వెంకట పూజిత
తండ్రి. లక్ష్మణమూర్తి డోర్ నెం.12-301/1 వేమగిరి తోట.కడియం మండలం తూర్పుగోదావరి జిల్లా 533125, సెల్.8341011389.

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 1/2025, O.S. No. 68/2012
Between:
1. శీలం సత్య వేంకట రామలక్ష్మి
2. దొమ్మేటి వేంకట సత్యకృష్ణ ఫణిప్రసాద్
-పిటీషనర్లు *(Decree Holders)*
Vs
1. కుదుపూడి రుక్మిణి, భర్త: గోవర్ధనరావు, కాటన్ గెస్టు హౌస్ వెనుక,యన్.టి.ఆర్.మార్గ్, అమలాపురం.
2. దొమ్మేటి సుజాత, భర్త: రామచంద్రరావు,-do-.
3. కుదుపూడి దమయంతి, భర్త: రాజబాబు,-do-.
-1 టు 3 రెస్పాండెంట్లు/ *Judgement Debtors/ JDrs*

పై నెంబరు దావాలో ఫైనల్ డిక్రీ ప్రకారం పిటీషనర్లు డిక్రీ హోల్డర్లుకు కేటాయించిన 1/4వ వంతు ఆస్తులు పిటీషనర్లు తరపున 1వ పిటీషనరుకు స్వాధీనపరచమని వారంటు దరఖాస్తు మరియు E.A. 17/2025 పిటీషను దాఖలు చేసినందున 3వ రెస్పాండెంటుకు ఆక్షేపణ ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట హాజరు అయి **ది. 10-7-2025వ తేదీ ఉదయం 10.30 నిIIలకు** తెలియపర్చుకొనవలెను. లేని ఎడల పరోక్షమందు విచారణ జరిపి తీర్మానించబడును.
అమలాపురం 24-6-25 — **ఎం.కె.గాంధీ**, వాదులు DHr's తరపు అడ్వకేటు

ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి.ప్రత్తిపాడు
O.S.No.218/2023
Between.
Balla Ravibabu ..వాది
D1. Penmatsha Uma Devi, W/o.Haranadhraju (late),aged about 59 years,R/o.D.No.1-14 Srungavruksham Village, Thondangi Mandal, Kakinada District.
D2. Penmatsha Venkata Rajesh Vardharn Varma,S/o.Haranadhraju(late),aged about 41 years, R/o.D.No.1-14 Srungavruksham Village, Thondangi Mandal, Kakinada District.
D3. Penmatsha Harichandana, D/o. Haranadhraju(late),aged about 39 years,R/o.D.No.1-14 Srungavruksham Village, Thondangi Mandal, Kakinada District. **...ప్రతివాదులు**

పైన నెంబర్ దావాలో ప్రతి వాదులైన 1,2,3 అయిన మీకు ఎన్ని మార్లు నోటీస్‌లు పంపినను మీరు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది.10-07-2025** న ఉదయం **గం.10.30 నిIIలకు** పై గౌరవ కోర్టు వారు ముందు మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొగలరు, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ. 10-07-2025
ఆకాశపు కేశవ నాగ మల్లేశ్వరరావు,
అడ్వకేట్, అన్నవరం,శంఖవరం మండలం
ఫోన్ నెం. 8019970001

మహారాజశ్రీ సివిల్ జడ్జి జూనియర్ వారి కోర్టు, కొత్తపేట
ఒ.యస్.నెం.60/2019
మధ్య
సయ్యప రాజు రామకృష్ణంరాజు ...వాది
మరియు
గురువిందల కళ్యాణ్ రవి శంకర్ అండ్ అనదర్
ప్రతివాది నెం.1 ...ప్రతివాదులు
గురువిందల కళ్యాణ్ రవి శంకర్, తండ్రి చిన వెంకటేశ్వరరావు, హిందూ, వయస్సు 34 సంIIరం, వ్యాపారం, డోర్‌నెం.13-9-2, ఓల్డ్ టౌన్, తణుకు పట్టణం, తణుకు మున్సిపాలిటీ, తణుకు డి.ఎమ్.సి. పశ్చిమ గోదావరి జిల్లా.
దావా సమను

పై నెంబరు దావా నందు శ్రీకోర్టు వారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీకు నోటీసు అమలు నిమిత్తము శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా ది.వి.**02-07-2025** తేదికి మీ హాజరు నిమిత్తం వాయిదా వేసినారు. సదరు వాయిదాకు మీరు స్వయముగా గాని వకీలు ద్వారా గాని పైకోర్టులో పై తేదీన ఉదయము గం.10.30 ని.కు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు కోర్టు వారికి తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమున దావా విచారించబడును.
తేది.28-06-2025
అడబాల త్రినాద ప్రభాకరరావు, అడ్వకేటు, డోరునెం.11-3/3, అగ్రహారము వీధి, కొత్తపేట. సెల్: 9494429922

జనరల్ నోటీసు
మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
G.W.O.P. No.46 / 2025
Between:
జెట్టి సౌజన్య ...పిటీషనర్
(In the matter of minor Yuva Srethan, Child of (Late) Jetti Satish Kumar and Jetti Sowjanya of Annavaram, Sankhavaram Mandal, Kakinada District)
మరియు
Nil ...రెస్పాండెంట్

పై నెంబరులో తెలిపిన పిటీషనర్ కుమారుడు అయిన జెట్టి యువ శ్రీతన్ మైనరు అయినందున పిటీషనర్‌కి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని ఆమె కుమారుడు చదువులు, తదితర ఖర్చుల నిమిత్తము అమ్ముటకు లేదా లోన్ తీసుకొనుటకు పర్మిషను ఇప్పించవలసిందిగా పై పిటీషనర్ ఈ ఒరిజినల్ పిటీషన్‌ను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయముపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ది.**04-07-2025** సంIIరం తేదీన ఉదయం గంII **10.30** నిముషములకు పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టువారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

1st Schedule: Kakinada District,Tondangi Mandal, Tuni Sub Registrar, Gopalapatnam Gram Panchayati, Gopalapatnam Village, S No. 31/1, D No. 2-64 dilapidated rcc dabha house with Asst. No. 363, vacant site to an extent of 483.33 Sq. yards or 404.11 Sq. yards bounded by:
East: Ft 37.6 or 11.43 mtrs House of Tunuguntla Mahesh, **South:** FT 106 or 32.30 mtrs Building of Pothula Rajarao, **West:** Ft 37.6 or 11.43 mtrs Annavaram Railway Station Road, **North:** FT 126 or 38.40 mtrs Site of Panchadi Padmavathi
2nd Schedule: Kakinada District, Tondangi Mandal, Tuni Sub Registrar, Gopalapatnam Gram Panchayati, Gopalapatnam Village, S No. 33/1, D No. 2-66 Asst. No. 365, vacant site to an extent of ac. 0-13 cents or 629.2 Sq. yards or 526.07 Sq. mtrs within the following boundaries :
East: Ft 42.6 or 12.80 mtrs House of Yadla Suryanarayana and others, **South:** Ft 128 or 39.00 mtrs House of Miriyala Kameswara Rao, G Buchiraju and others, **West:** Ft 46.09 or 14.24 mtrs Joint property purchased from Bejawada Satya Sudharkar, **North:** Ft 128.06 or 39.06 mtrs Path way to go to schedule property and 1st vendor of this document purchased property from one Panchadi Padmavathi.
3rd Schedule: Kakinada District, Tondangi Mandal, Tuni Sub Registrar, Gopalapatnam Gram Panchayati, Gopalapatnam Village, S No. 31/1, D No. 2-64 dilapidated rcc dabha house with Asst. No. 363, vacant site to an extent of 483.33 Sq. yards or 404.11 Sq. yards within the following boundaries:
East: Ft 37.6 or 11.43 mtrs House of Tunuguntla Mahesh, **South:** FT 106 or 32.30 mtrs Building of Pothula Rajarao, **West:** Ft 37.6 or 11.43 mtrs Annavaram Railway Station Road, **North:** FT 126 or 38.40 mtrs Site of Panchadi Padmavathi
(By Court Order)
L V. SURESH, Advocate, Kakinada, Cell: 9030180108

In the Court of the Hon'ble IIIrd Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 1165/2024
Between:
State Bank of India, Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada, Represented by its Manager ***...Plaintiff***
AND
Sri Durga Traders, Rep. by its proprietor Adapa Sunitha ***...Defendant***
Defendant:
Sri Durga Traders, Rep. by its Proprietrix, Adapa Sunitha, W/o. Adapa Suresh, Business, R/o. D.No. SLI, Industrial Area, Kakinada, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టర్ పోస్టు ద్వారాను నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 23-07-2025వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గంII 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

In the Court of the Hon'ble IVth Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 1209/2024
Between:
State Bank of India, Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada, Represented by its Manager ***...Plaintiff***
AND
Syamala Cake House, Rep. by its proprietor Taninki Raja Rajeswari ***...Defendant***
Defendant:
Syamala Cake House, Rep. by its Proprietor, Taninki Raja Rajeswari, D/o. Matti Venkata Rao, Business, D.No. 1-293/4, Teachers Colony, Near Vinayaka Temple, Rayudupalem, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టర్ పోస్టు ద్వారాను నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 17-07-2025వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గంII 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE KAKINADA
E.P. No.752 / 2024 IN ARC NO. 227 / 2019
Between:
M/s Shiram Finance Ltd., Kakinada Branch, **(Formerly Know as M/s Shiram City Union Finance Ltd)** Rep. by its Cheif Business Manager & Pover of Attorney Holder **O.Krishna Kumar** ... DHR
And
1.Pilli Manikanta Swami and Anothers
2. Pilli Seethamma
3.Godala Venkateswara Rao .....JDRS
JDR1: Pilli Manikanta Swami , S/o Satyarayana ,Hindu, Age: 29 Years, Contract Worker, D.No.2-236, BC Peta, Sarpavaram, Kakinada Rural,East Godavari District- 533 005.

పై నెంబరు అమలు గ్రంధములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయు చున్నారు. కావునా శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **07-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావునా మీరు ఆరోజు **ఉదయం 10.30** నిIIలకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Gurram Srimannarayana Swami
Gurram Atchyutha Satya Sai Jyothi
Advocates, Kakinada
Cell No. 9866191397

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE KAKINADA
E.P. No.324 / 2024 IN ARC NO. 220 / 2020
Between:
M/s Shiram Finance Ltd., Kakinada Branch, **(Formerly Know as M/s Shiram City Union Finance Ltd)** Rep. by its Cheif Business Manager & Pover of Attorney Holder **O.Krishna Kumar** ... DHR
And
1.Konala Veeraswamy and Anothers
2. Penkey Siva Prasad
3.Konala Anantha Lakshmi .....JDRS
JDR1: Konala Veeraswamy , S/o Suryanarayana , Age: 25 Years, Aqua Business, D.No.1-24, Ramalayam Veedhi,Madhavapatnam,Kakinada, East Godavari District- 533 005.

పై నెంబరు అమలు గ్రంధములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయు చున్నారు. కావునా శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **10-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావునా మీరు ఆరోజు **ఉదయం 10.30** నిIIలకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Gurram Srimannarayana Swami
Gurram Atchyutha Satya Sai Jyothi
Advocates, Kakinada
Cell No. 9866191397

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE KAKINADA
E.P. No.469 / 2023 IN ARC NO. 152 / 2015
Between:
M/s Shiram Finance Ltd., Kakinada Branch, **(Formerly Know as M/s Shiram City Union Finance Ltd)** Rep. by its Asst. Genaral Manager & G.P.A Holder **D. Ram Mohan,** RAJAHMUNDRY ... DHR
And
1.Khandavilli Veera Venkata Satyanarayana Murthy and Others
2.Khandavilli Veera Venkata Naga Satya Kishore
3.Khandavilli Kasi Annapurna .....JDRS
JDR2: Khandavilli Veera Venkata Naga Satya Kishore, S/o V.V Satyanarayana, Hindu,Age:31Years,D.No.6-2-7/2, Suryarao Peta, Kakinada.

పై నెంబరు అమలు గ్రంధములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయు చున్నారు. కావునా శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **14-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావునా మీరు ఆరోజు **ఉదయం 10.30** నిIIలకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Gurram Srimannarayana Swami
Gurram Atchyutha Satya Sai Jyothi
Advocates, Kakinada
Cell No. 9866191397

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE KAKINADA
E.P. No.758 / 2024 IN ARC NO. 188 / 2021
Between:
M/s Shiram Finance Ltd., Kakinada Branch, **(Formerly Know as M/s Shiram City Union Finance Ltd)** Rep. by its Asst. Genaral Manager & G.P.A Holder **D. Ram Mohan,** RAJAHMUNDRY ... DHR
And
1.Surada Naga Mani and Another
2.Surada Adi Narayanarao(Died)
3.Surada Venkateswara Rao .....JDRS
JDR1: Surada Naga Mani , W/o Venkateswara Rao, Hindu, Age: 50 Years, Tailoring Work, D.No. 3-18-102,Anjaneya Swamy Temple Street, Kotha Kakinada -533 003, East Godavari District.

పై నెంబరు అమలు గ్రంధములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయు చున్నారు. కావునా శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **07-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావునా మీరు ఆరోజు **ఉదయం 10.30** నిIIలకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Gurram Srimannarayana Swami
Gurram Atchyutha Satya Sai Jyothi
Advocates, Kakinada
Cell No. 9866191397